Registered No. HSE/49.

[Price : Rs.1-00 Paise

RIGHT TO INFORMATION

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 17 AMARAVATI, MONDAY, 17th SEPTEMBER, 2018.

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 17th September, 2018.

## L. A. BILL No. 17 of 2018

**A BILL FURTHER TO AMEND THE CODE OF CRIMINAL PROCEDURE, 1973, IN ITS APPLICATION TO THE STATE OF ANDHRA PRADESH.**

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Sixty-ninth year of the Republic of India as follows :-

1. (1) This Act may be called the Code of Criminal Procedure (Andhra Pradesh Amendment) Act, 2018. *Short title extent and commencement.*

(2) It extends to the whole of the State of Andhra Pradesh.

(3) It shall come into force on such date as the State Government may by notification, in the Andhra Pradesh Gazette, appoint.

2. In the Code of Criminal Procedure, 1973 (herein after referred to as the Principal Act) in section 441, in sub-section (1), the following words shall be added at the end, namely,- *Amendment of section 441. Central Act 2 of 1974.*

## MEMORANDUM REGARDING DELEGATED LEGISLATION

Clause 1 (3) of the Bill authorize the Government to issue notification in respect of matters specified therein and generally to carry out the purposes of the Act.

Such notification so issued or made, which are intended to cover matters mostly of procedural in nature are to be laid on the Table of the both the Houses of the State Legislature and will be subject to any modification made by the Legislature.

The above provision of the Bill regarding delegated legislation is thus of normal type and are mainly intended to cover matters of procedure.

**KOLLU RAVINDRA,**
MINISTER FOR LAW & JUSTICE,
SKILL DEVELOPMENT,YOUTH,
SPORTS,UNEMPLOYMENT BENEFITS,
NRI,EMPOWERMENT AND RELATIONS.

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.**

The Code of Criminal Procedure (Andhra Pradesh Amendment) Bill, 2018, after it is passed by both the Houses of the State Legislature may be reserved by the Governor for the consideration and assent of the President, under article 254 (2) of the Constitution of India.

**KOLLU RAVINDRA,**
MINISTER FOR LAW & JUSTICE,
SKILL DEVELOPMENT,YOUTH,
SPORTS,UNEMPLOYMENT BENEFITS,
NRI,EMPOWERMENT AND RELATIONS

**M. VIJAYA RAJU,**
Secretary to State Legislature (I/c).

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2018, సెప్టెంబరు 17వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2018లోని 17వ శాసనసభ బిల్లు

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమునకు వర్తింపజేయుటలో క్రిమినలు ప్రక్రియాస్మృతి, 1973ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజా రాజ్యపు అరవై తొమ్మిదవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి ఈ క్రింది విధముగా శాసనము చేసినది:-

1. (1) ఈ చట్టమును క్రిమినలు ప్రక్రియాస్మృతి (ఆంధ్రప్రదేశ్ సవరణ) చట్టము, 2018 అని పేర్కొనవచ్చును. *సంగ్రహనామము, విస్తరణ మరియు ప్రారంభము.*

(2) ఇది, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంతటికి విస్తరించును.

(3) ఇది, రాష్ట్ర ప్రభుత్వము ఆంధ్రప్రదేశ్ గెజెటులో అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన అమలులోనికి రావలెను.

2. (ఇందు ఇటు పిమ్మట ప్రధాన చట్టమని పేర్కొనబడు) క్రిమినలు ప్రక్రియాస్మృతి, 1973 యొక్క 441వ పరిచ్ఛేదపు, ఉపపరిచ్ఛేదము (1)లో చివర ఈ క్రింది పదములను చేర్చవలెను, అవేవనగా,- *441వ పరిచ్ఛేదమునకు సవరణ. 1974లోని 2వ కేంద్ర చట్టము.*

"మరియు ఘోరమైన/తీవ్రమైన అపరాధముల విషయములో న్యాయస్థానముచే నిర్ణయించబడిన తేదీనాడు, హామీదారు అపరాధిని హాజరుపరచుటలో వైఫల్యము చెందినయెడల, హామీ పత్రంలో విహితపరచబడిన మొత్తమునకు మించని జరిమానా విధింపునకు.".

3. ప్రధాన చట్టము యొక్క రెండవ అనుసూచిలో గల ఫారం నెం.45లోని 2వ పేరాగ్రాఫులో గల "రూపాయల మొత్తమును ప్రభుత్వమునకు కోల్పోవుటకు" అను పదముల తరువాత ఈ క్రింది పదములను చేర్చవలెను. అవేవనగా:- *రెండవ అనుసూచిలోని ఫారం నెం.45 యొక్క సవరణ.*

"మరియు న్యాయస్థానముచే నిర్ణయించబడిన తేదీనాడు, నిందితున్ని హాజరుపరచుటలో నేను విఫలుడనైన సందర్భములో, న్యాయస్థానముచే విధించబడు జరిమానాను నేను చెల్లించగలను."

## ఉద్దేశాలు – కారణాలు

గౌరవనీయ ఉన్నత న్యాయస్థానపు న్యాయాధీశులు మరియు జిల్లా స్థాయిలోని న్యాయాధికారుల మధ్య పరస్పర చర్యకు ముగింపు పలికేందుకు, న్యాయాధికారుల మహాసభను నిర్వహించవలసినదని, హైదరాబాదులోని ఉన్నత న్యాయస్థానాన్ని భారత గౌరవనీయ అప్పటి ప్రధాన న్యాయమూర్తి ఆదేశించడం జరిగింది. స్టేక్‌హోల్డర్లు అందరితో హైదరాబాదులో 2016, మార్చి 19 మరియు 20వ తేదీలలో రాష్ట్రస్థాయి న్యాయాధికారుల మహాసభను ఉన్నత న్యాయస్థానము నిర్వహించింది. సదరు సభ సమావేశపు అజెండాలో ఒక ముఖ్యమైన అంశము “సివిలు, క్రిమినలు కేసులలో ట్రయలు ప్రాసెసు–మేనేజిమెంటు యొక్క ప్రభావము” అనే విషయము. ఘోర అపరాధము విషయములో, నిర్ణయించబడిన తేదీనాడు హామీదారు, నిందితున్ని హాజరుపరచడంలో వైఫల్యము చెందినయెడల, ఉపేక్ష శిక్ష విధించేందుకు క్రిమినలు ప్రక్రియాస్మృతి, 1973ను తగురీతిగా సవరించాలని ఆ సమాలోచనల సమయంలో సూచించడం జరిగింది. ఆ విధముగా హామీదారుపై విధించబడిన శిక్ష తిరిగి పరిశీలించబడదగనిదిగాను మరియు అపీలు చేయబడదగనిదిగాను ఉండును.

పైన పేర్కొనబడిన సూచన సివిలు ప్రక్రియాస్మృతి, 1908 యొక్క 123వ పరిచ్ఛేదము క్రింద గౌరవనీయ న్యాయాధీశుల కమిటీ నియమావళి సమక్షమున పర్యాలోచనకు వచ్చింది. అందు మీదట క్రిమినలు ప్రక్రియాస్మృతి, 1973 యొక్క 441 యొక్క పరిచ్ఛేదము మరియు ఫారం నెం.45ను సవరించడానికి తీర్మానించడమైనది. దానిని గౌరవనీయులైన న్యాయాధీశుల న్యాయస్థానము ఆమోదించడం జరిగింది.

తదనుసారంగా ప్రభుత్వం, క్రిమినలు ప్రక్రియాస్మృతి, 1973ను తగురీతిగా సవరించడానికి నిర్ణయించింది.

ఈ బిల్లు, పై నిర్ణయములను అమలుపరచు నిమిత్తము ఉద్దేశించబడినది.

**కొల్లు రవీంద్ర,**
న్యాయ మరియు న్యాయపాలన,
నైపుణ్యాభివృద్ధి, యువజన, క్రీడలు, నిరుద్యోగభృతి,
ఎన్ఆర్ఐ సాధికారత మరియు సంబంధాల శాఖ మంత్రి.

## ప్రదత్త శాసన నిర్మాణమునకు సంబంధించిన వివరణ

బిల్లులోని ఖండము 1(3), అందులో నిర్దిష్టపరచబడిన విషయములకు సంబంధించి మరియు సాధారణంగా ఈ చట్టపు ప్రయోజనములను నెరవేర్చడానికి అధిసూచనను జారీ చేయడానికి ప్రభుత్వమునకు ప్రాధికారమిచ్చుచున్నది.

ఆ విధముగా జారీ చేయబడిన లేదా చేయబడిన అధిసూచన చాలావరకు ప్రక్రియాపరమైన విషయములకు సంబంధించినవే, అది రాష్ట్ర శాసనమండలి ఉభయ సదనముల సమక్షమున ఉంచబడి, అది శాసనమండలి చేయు ఏవేని మార్పునకు లోనై ఉండును.

కనుక, ప్రదత్త శాసన నిర్మాణమునకు సంబంధించిన బిల్లులోని పై నిబంధన సాధారణమైనది మరియు ప్రధానముగా ప్రక్రియాపరమైన విషయములకు సంబంధించినవి.

కొల్లు రవీంద్ర,
న్యాయ మరియు న్యాయపాలన,
నైపుణ్యాభివృద్ధి, యువజన, క్రీడలు, నిరుద్యోగభృతి,
ఎన్ఆర్ఐ సాధికారత మరియు సంబంధాల శాఖ మంత్రి.

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

క్రిమినలు ప్రక్రియాస్మృతి (ఆంధ్రప్రదేశ్ సవరణ) బిల్లు, 2018ని రాష్ట్ర శాసనమండలి ఉభయ సదనములు ఆమోదించిన పిమ్మట, భారత సంవిధానములోని 254(2)వ అనుచ్ఛేదము క్రింద రాష్ట్రపతి పర్యాలోచన మరియు అనుమతి నిమిత్తము గవర్నరు ప్రత్యేకించవలెను.

**కొల్లు రవీంద్ర,**
న్యాయ మరియు న్యాయపాలన,
నైపుణ్యాభివృద్ధి, యువజన, క్రీడలు, నిరుద్యోగభృతి,
ఎన్ఆర్ఐ సాధికారత మరియు సంబంధాల శాఖ మంత్రి.

**ఎం. విజయ రాజు,**
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి (ఇన్‌ఛార్జి).

Printed by the Commissioner of Printing, at A.P. Legislative Assembly Printing Press, Amaravati.